తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, జనవరి 09, 2025 | సంపుటి-1 సంచిక-29 పేజీలు - 8

The Largest Readers Local Digital



## హస్తంలో కోవర్టు రాజకీయం!

### మెదక్ నియోజకవర్గంలో వారిదే హవా

- నిజమైన కార్యకర్తలకు అన్యాయం
- తెలిసినా పట్టించుకోని పార్టీ పెద్దలు
- భూ దందాలు, వ్యాపారాలు కాపాడుకోవడమే లక్ష్యం
- నామినేటెడ్ పదవులపై కన్నేసిన కోవర్టులు
- కట్టడి చేయకుంటే పార్టీకి నష్టమంటున్న కార్యకర్తలు

2

మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల హంగామా కొనసాగుతోంది. నిన్నా, మొన్నటి వరకు ఇతర పార్టీలో ఉన్న వారు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగానే ఈ పార్టీలోకి చేరిపోయారు. అప్పటి వరకు అంతా బాగానే ఉంది. రానురాను వారి అసలు స్వరూపం బయటపెట్టడం ప్రారంభిస్తారు. ఖద్దరు ముసుగులో కోవర్టు రాజకీయం చేయడం వారికి అలవాటు. తమకున్న లావాదేవీలు, రియల్ వ్యాపారాలు కాపాడుకోవడానికి నమ్మినబంటులాగా వ్యవహరిస్తారు. అవసరమైతే వారే ముందుండి వ్యవహారాలు చక్కదిద్దడం, వినకపోతే పార్టీ నేతలకు వారిపై చాడీలు చెప్పడం చేస్తారు..పార్టీని నమ్ముకొని, ఏళ్ళ తరబడి పార్టీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలు కోవర్టు రాజకీయాలను తట్టుకోలేకపోతున్నామని, దీంతో నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు... ఈ తతంగమంతా పార్టీ పెద్దలకు తెలిసినా వారికే మద్దతు పలుకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)





అభిమాన నేతకు..

## అడుగడుగునా నీరాజనం

- అశేష జనవాహిని మధ్య మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు
- కాళ్లకల్ శివారులో మైనంపల్లికి గజమాలతో సత్కరించిన మహిపాల్ రెడ్డి
- బంగారమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు
- 45 కిలోల కేకు కట్ చేసిన మైనంపల్లి హనుమంతరావు

8



మైనంపల్లి హన్మంతరావు ఆ పేరు వింటేనే కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిపోతుంది. హన్మంతన్న అంటూ పిలుచుకునే వ్యక్తి జన్మదిన సంబరాలంటే అభిమానులకు, కార్యకర్తలకు పండగ వాతావరణమే. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారిపై మాజీ సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క
- ప్రాజెక్టు కోసం వంద ఎకరాల భూమి గుర్తింపు
- త్వరలో నివేదికలు అందిస్తాం
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

2

## రైతులకు విరివిగా రుణాలివ్వాలి

- డిసిసిబి ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలకు పెద్దపీట వేయాలి
- కమర్షియల్ బ్యాంకులతో పోటీపడి రైతులకు సేవలు అందించాలి
- గృహ నిర్మాణ రుణాల్లాంటి వినూత్న పథకాలు చేపట్టాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

7



## దివ్యాంగులకు జాబ్ మేళా

- సద్వినియోగం చేసుకొని.. ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2

## వీధి కుక్కలకు వింత వ్యాధి

- భయాందోళనలో ప్రజలు ...
- ఎలర్జీతో బారినపడుతున్న కుక్కలు
- ప్రభుత్వ వైద్యాధికారులు స్పందించి నివారణచర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు

7

# హస్తంలో కోవర్టు రాజకీయం!



- మెదక్ నియోజకవర్గంలో వారిదే హవా
- నిజమైన కార్యకర్తలకు అన్యాయం
- తెలిసినా పట్టించుకోని పార్టీ పెద్దలు
- భూ దందాలు, వ్యాపారాలు కాపాడుకోవడమే లక్ష్యం
- నామినేటెడ్ పదవులపై కన్నేసిన కోవర్టులు
- కట్టడి చేయకుంటే పార్టీకి నష్టమంటున్న కార్యకర్తలు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కోర్టుల పెత్తనం రోజురోజుకు పెరిగిపోతుందన్న ప్రచారం కొనసాగుతోంది. ఇందుకు పార్టీ పెద్దలు సైతం వారిని చేరదీయడంతో మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత పది సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని ఎన్నో అవమానాలకు గురైనా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ నేతలకు గుర్తింపు లేకుండా పోతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం పార్టీ పెద్దలు పట్టించుకోవడం లేదన్నది స్పష్టమవుతోంది. ఇదే అదనుగా భావించి ఇతర పార్టీలో ఉండి ఎన్నికలు ముగిసిన తర్వాత గెలుపొందిన పార్టీలోకి చేరి పెత్తనం చెలాయించడం కోవర్టుల పని. తమ వ్యాపారాలకు ఆటంకం కలగకుండా, ఖద్దరు ముసుగులో తమ పనులు చక్కబెట్టుకోవడానికి పార్టీ నేతల ముందు మర్యాదలు పాటిస్తున్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలో పదవులను పొంది ప్రస్తుతం అధికార పార్టీలో చేరినా ఇరు పార్టీల వారితో సత్సంబంధాలు కొనసాగించడం వారికి అలవాటుగా మారింది. ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములవలే నియోజకవర్గంలో అధికార పార్టీలో వలస వాదుల హంగామా కొనసాగుతుందనేది జగమెరిగిన సత్యం. ప్రస్తుతం వలసవాదుల పైరవీలు, క్రిందిస్థాయి కార్యకర్తలపై హుకుం ఇప్పటికీ ఇంకా కొనసాగుతున్నాయనేది బహిరంగ ప్రచారం. ఈలాంటి సంచార నాయకుల వల్ల ఎప్పటికైనా పార్టీకి ముప్పు తప్పదని ఇలాంటి వారిపై పార్టీల అధిష్ఠానం ప్రత్యేక నిఘా పెట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు.



## ప్రక్షాళన చేస్తారా ?

మెదక్ నియెజకవర్గానికే కాకుండా జిల్లాకు కాంగ్రెస్ పార్టీలో పెద్దన్నగా ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా నేనున్నానంటూ ముందుండే రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీలో కొనసాగుతున్న కోవర్టుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత మెదక్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిలో చాలా వరకు కోవర్టు రాజకీయాలు చేసే వారే చేరగా వారికే అందలమెక్కిస్తున్నారని, నిజమైన కార్యకర్తకు అన్యాయం జరుగుతుందని పలువురు వాపోతున్నారు. కోవర్టుల వ్యవహారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మైనంపల్లి హన్మంతరావుకు ఫిర్యాదులు అందినట్లు కూడా విశ్వసనీయ సమాచారం. అయితే వారిపై ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్న కార్యకర్తల్లో మెలుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఆ పదవులను పొందేందుకు కోవర్టు నేతలు విశ్వప్రయత్నం సాగిస్తున్నట్లు తెలిసింది. వారి ఆగడాలకు కట్టడి చేసి పార్టీకి కట్టుబడిన వారికి పదవులు దక్కేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం

- సద్వినియోగం చేసుకొని.. దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన కలెక్టర్

**సంగారెడ్డి, జనవరి 8 సిరి న్యూస్** జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క





**మెదక్/ సంగారెడ్డి, జనవరి 8(సిరిన్యూస్)** మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో నర్సాపూర్లో దేవస్థానం భూమి 100 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ఇంకో 50 ఎకరాల భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలో టోటల్ సబ్ స్టేషన్స్ 75 ఉన్నాయని సర్వే నెంబర్ల వారీగా నివేదికలు అందజేసే విధంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు సూచించినట్టు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ పీడి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శశికళ, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఏ.శంకర్, డీఈ చాంద్ షరీఫ్ పాషా, ఏడీ మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ క్రాంతి వల్లూరు, డీఆర్ఓ జ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమాధికారి అఖేలేష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి
# రక్షిత మంచి నీరు

- జనవరి 20వ తేదీ లోపు నూతన రిజర్వాయర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం
- పెండింగ్ పనులు పూర్తి చేయండి వచ్చే వేసవికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక జలమండలి
- అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 8 (సిరి న్యూస్)** ఈనెల 20వ తేదీలోపు బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ల ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులు, మున్సిపల్ చైర్మన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు పైప్ లైన్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ, లాలాబావి కాలనీ, బంధం కొమ్ము



లలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని 20వ తేదీ లోపు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాలిటీల నుండి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 15,000 మంది లబ్దిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. . ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సి పల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్, శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షల్లో రెండో స్థానంలో నిలిచిన సాదియా నౌశిన్
### విద్యార్థికి అభినందనలు తెలియజేసిన మిర్జాపూర్(బి) జడ్పీహెచ్ ఉపాధ్యాయ బృందం

**న్యాల్కల్, జనవరి 8(సిరి న్యూస్)** విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వీలుగా తెలంగాణ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వాంచిన 2025 టాలెంట్ పరీక్షలో ఓ విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మండల పరిధిలోని మిరజాపూర్ (బి )జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థి సాదియా నౌశిన్ మండల, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి తన కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయు లకు పాఠ



శాకు గర్వకారణం గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారంనాడు పాఠశాల ఉపాధ్యాలు విద్యార్థినిని అభినందిస్తు షాలువ పూలమాలాలతో సన్మానించి సత్కరించారు. విద్యార్థి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి ప్రతిభ కనబరుచుటకు ప్రోత్సహించిన జీవ శాస్త్ర ఉపాధ్యారాలు సరసశ్వతిని కూడా అభినందనలు తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు రాజకుమార్ ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సిద్దిపేట, జనవరి 8 సిరి న్యూస్:** సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సింగిరెడ్డి శశికళ రెడ్డి పర్యవేక్షణలో సిద్దిపేట సానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో సంక్రాంతీ సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల లో పాల్గొని విజేతలు మొదటి బహుమతి అరుణ, రెండవ బహుమతి వసుధ, మూడవ బహుమతి భార్గవి లకు బహుమతులు, వారితోపాటుగా భాగస్వాములు అందరికీ కూడా కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడ్డాయి. సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కేశిరెడ్డి శశికళ రెడ్డి అధ్యక్షతన బహుమతి అందజేయగా, ఇర్రి ఉమా సురేషన్ రెడ్డి వర్కింగ్ ప్రసిడెంట్, సింగిరెడ్డి విజయరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్, శైలజ రెడ్డి, తిరుమలరెడ్డి, సుజాత, పద్మ రెడ్డి మరియు రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ,పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్



రెడ్డి యొక్క సమన్వయంతో రెడ్డి జేఏసీ దుర్గారెడ్డి సిద్దారెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితి కార్మికుల జీతాలు
# వెంటనే విడుదల చేయాలి
### బిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం

**శివంపేట్, జనవరి 8 (సిరి న్యూస్)** మెదక్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల లో పని చేస్తున్న కార్మికులకు పెండింగు లో ఉన్న నాలుగు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలను నిరంతరం పరిశుభ్రం గా ఉంచడంలో ముఖ్య పాత్ర వహిస్తున్న కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించకపోవడం సరికాదాన్నారు. రాష్టం లోని ప్రజలందరూ ఓ వైపు సంక్రాంత్రి పండుగ జరుపుకోవడానికి సిద్దమైతున్న వేళ గ్రామ పం చాయితీ కార్మికులకు జీతాలు రాక పూట గడవడం కష్టంగా మారడం బాదాకారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయితీ కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు
# అందజేసిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 8 (సిరిన్యూస్)** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్, నాగల్ గిద్ద. మండల పరిధిలోని మావినెల్లి, ఎన్జీ హుక్రాన గ్రామాలకు చెందిన గోదావరి కు. సత్తమ్మ, లకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60000, రూ.29500 చెక్కులను వారి సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి లబ్దిదారులకు అందజేశ్వారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ లు మనోహర్ పటేల్. బాస్వరాజ్. సాగర్.జానీ పటేల్.విష్ణువర్ధన్ రెడ్డి. సంగారెడ్డి .కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న నారాయణఖేడ్ రక్తదాన శిబిరం



**నారాయణఖేడ్ జనవరి 8 (సిరి న్యూస్)** స్వామి వివేకానంద స్పూర్తితో జనవరి 12 ఆదివారం ఆయన జయంతి సందర్భంగా నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ ఒక ప్రకటనలో తెలిపారు. "ఖేడ్" నియోజకవర్గ గ్రామాల యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిబిరం పల్లవి మోడల్ స్కూల్ ,పాత భారత్ గ్యాస్ గోదాం ప్రక్కన కరస్ గుత్తి రోడ్, నారాయణఖేడ్లో ఉదయం 10గం.లకు నిర్వహించబడుతుందన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 7989894520,6305043932, 9494606674కు సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఓంప్రకాష్, నర్సిములు, బంగారాజు, సంతోష్ రావు పాటిల్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి
### సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్

**సంగారెడ్డి, జనవరి 8 ( సిరి న్యూస్ )** ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పేర్కొన్నారు. వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ పదవి విరమణ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పదవి విరమణ చేసిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ ను చింత సాయినాథ్ శాలువాతో సన్మానించి, పూలమలతో సత్కరించారు.కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్, ఎంజి అన్వార్, మసూద్ ,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న

# ప్రభుత్వ గురుకులాలు

- విద్యార్థులు ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి
- ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి , జనవరి 8 (సిరి న్యూస్)** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ




తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర



**సంగారెడ్డి, జనవరి 8 ( సిరి న్యూస్ )** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో సమస్య లను పరిశీలించిన ఫోరమ్ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకి పోతిరెడ్డిపల్లి హోసింగ్ బోర్డు కాలనీలు, రెడ్డికాలనీ, విద్య నగర్, బ్యాంకు కాలనీ, 10,11,12 వార్డు లకు చెందిన ప్రజలు అంత్యక్రియలు చేయడానికి పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకు వస్తారని, ఇక్కడ కనీసం నీటి వసతి, చీకటి పడితే లైటింగ్ సదుపాయాలు లేవని, ఉన్న చేతి పంపు బోర్ చెడి పోయిందని, హైమాస్ లైట్ ఉన్న పని చేయడం లేదని వెంటనే అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి, అంత్యక్రీయలకు వచ్చే వారికీ నీటి వసతి, లైటింగ్ సౌకర్యం, రోడ్డు వసతి కల్పించాలని ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి డిమాండ్ చేస్తుందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, స్థానికులు మధు, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం

# రైతు పక్షపాత ప్రభుత్వం

- రైతు భరోసా రూ.12వేల నిర్ణయం అభినందనీయం
- టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**సంగారెడ్డి, జనవరి 8 ( సిరి న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే , నాయకత్వం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాబినెట్ మంత్రులు రైతు భరోసా 12000, చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి ఐ.బి లో రైతు సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సంగారెడ్డి లో టి జి ఐ ఐ సి చైర్మన్ సంగారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ రైతుల తో కలసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకంచేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు రైతు భరోసా 12000 చేసినందుకు సంగారెడి నియోజకవర్గ రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు సీడీసీ చైర్మన్ రాంరెడ్డి సంగారెడ్డి మార్కెటింగ్ చైర్మన్ రామచందర్ నాయక్ సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి ఆనంతకిషన్ ప్రభు,సదాశివపేటమండల ప్రెసిడెంట్ సిద్దన్న కంది పార్టీ మండల ప్రెసిడెంట్ మోతి లాల్ నాయక్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ వెంకట్ ,చిత్తరి యాదగిరి, కసిని రాజు, కిరణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై అవగాహన



**సంగారెడ్డి , జనవరి 8 ( సిరి న్యూస్ )** జిల్లాపరిషత్ ఉన్నంతపాఠశాల సిహెచ్ కోనాపూర్లో బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మూఢ నమ్మకాల నిర్మూలనే లక్ష్యంగా అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మట్టిలో మంట మండిచడం, గాజుసీసా పెంకులపై జె వి వి సభ్యులు, విద్యార్థులచే నడిపించడం, నిమ్మకాయను కొస్తే రక్తం కలర్ రావడం, మంటతో విద్యార్థుల చేతులపై రాయడం, మొదలగు కార్యక్రమాల అవగాహన కల్పించడం జరిగింది, బాబాలను , మంత్రగల్లను, నమ్మవద్దని, అనారోగ్యం కు గురైతే హాస్పిటల్ కు వెళ్ళి చికిత్స తీసుకోవాలని, శాస్త్ర సాంకేతికంగా, అభివృద్ధి చెందుతున్న, క్రమంలో ఇంక ప్రజలు మూఢ విశ్వాసలపై మొగ్గు చూపడం ధారణం అని జె. వి. వి. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గైన. బాలయ్య అన్నారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో విద్యార్థులు ముందుండాలని హెచ్.ఎం, రవీందర్ అన్నారు, ఇట్టి కార్యక్రమంలో జె బి వి వి జిల్లా కార్యదర్శి, ఫిజిక్స్ టీచర్స్ వరప్రసాద్, భూమయ్య, మల్లేశం,లలిత,రాములు అర్చన నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకు ప్రత్యేక బస్సులు

### సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్



**సంగారెడ్డి, జనవరి 8 ( సిరి న్యూస్ )** సంక్రాంతి సందర్భంగా, రూట్ వైస్ గా బస్సులు వేయడం జరిగింది. ముఖ్యంగా సంగారెడ్డి నుండి, లింగంపల్లి, పటాన్చెరు నుండి పిట్లం వరకు డైరెక్టుగా ఎక్స్ ప్రెస్ బస్సులను నడపడం జరుగుతుంది. సిద్దిపేట నుంచి సికింద్రాబాద్, హైదరాబాదు వరకు, నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్ వరకు, జహీరాబాద్ నుండి హైదరాబాద్ వరకు, మెదక్ నుండి హైదరాబాద్ వరకు, నడపడం జరుగుతుందని, ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని, బస్సులు నడ పడం జరుగుతుందని, సంగారెడ్డ డిపో మేనేజర్, ఉపేందర్, తెలిపారు. సంక్రాంతి పండుగ వివిధ రూట్లలో బస్సులను రద్దీకి అనుగుణంగా బస్సులు నడపడం జరుగుతుందని ప్రయాణికులకు ఎవరికి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసామని డిపో మేనేజర్ తెలిపారు.. ప్రభుత్వం పండుగను దృష్టిలో పెట్టుకొని వెంటనే డ్రైవర్లను నియమిస్తే మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా అవుసుల భవాని

### జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా



**పెద్ద శంకరంపేట, జనవరి 8 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా పెద్ద శంకరంపేటకు చెందిన అవుసుల భవాని నియామకం చేశారు. ఈ మేరకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నాయకురాలు అల్కలాంబ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావులు నియామక పత్రాన్ని మెయిల్ ద్వారా బుధవారం జారీచేశారు. బుధవారం భవాని మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజేష్ కుమార్, నాయకులు జనార్దన్, గంగారెడ్డి, నరసింహచారి, సత్యం, హరి కిషన్, సంగమేశ్వర్, తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసంక్రమిత వ్యాధులపై, వైద్య సౌకర్యాలపై

# అవగాహన కార్యక్రమం




**సిద్దిపేట, జనవరి 8 సిరి న్యూస్:** కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులపై హైదరాబాద్లో జరుగుతున్న జాతీయ సెమినార్లో భాగంగా ఫీల్డ్ విజిట్ లో సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న అసంక్రమీత వ్యాధులకు అందుతున్న వైద్య సేవలను పార్థసారథి సేన్ శర్మ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర ప్రదేశ్ , ఆర్.వి కర్నన్ కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, ఆరాధన పట్నాయక్ మేనేజింగ్ డైరెక్టర్ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, విజయ్ దయ రామ్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ చతిస్గడ్ ,డాక్టర్ భారతి దీక్షిత్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ రాజస్థాన్, ఇంద్రాణి కౌశల్ సీనియర్ ఈ ఏ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, డాక్టర్ అకౌసరహి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎం నాగాలాండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన , ఎన్సీడీ కార్యక్రమ అధికారులు సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఎన్ సి డి సెంటర్ను తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, దయాలసిస్ సెంటర్, ములుగు, మర్కుక్, కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు మామిడియాల, నెమటూర్, ఎర్రవల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను, బస్తీ దవాఖాన, కాలకుంట కాలనీ, పట్టణ ఆరోగ్య కేంద్రం నాసరపుర సందర్శించారు. అక్కడ జరుగుతున్న అసంక్రమిక వ్యాధుల సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను, వారికి లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను పరిశీలించారు. గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య శాఖ అధికారుల బృందంతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లాలో అసంక్రమిత వ్యాధుల వైద్య సేవలకొరకు ప్రభుత్వం కల్పించిన వైద్య సౌకర్యాలను, వైద్య సేవల వివరాలను వివరించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ విమల తామస్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిటెంట్ డాక్టర్ శాంతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఆర్పిఎల్ సంబరాలు

- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చేతుల మీదుగా జెర్సీ ఆవిష్కరణ**
- **పోటీలు ప్రారంభించిన సీఐ**



**రామాయంపేట జనవరి 8 (సిరి న్యూస్)** ప్రతి సంవత్సరం అట్టహాసంగా జరిగే రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. జొన్నల బాలు స్పాన్సర్ చేస్తున్న ఈ పోటీలు మంగళవారం రాత్రి సిద్దిపేట చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా జెర్సీ, కప్పును ఆవిష్కరించారు. ప్రత్యేక విద్యుత్ దీపాల వెలుగులో, బాణాసంచా శబ్దాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కళాశాల మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, నిర్వాహకులు బసన్నపల్లి మల్లేశం, ఉమామహేష్, ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, సంతోష్, ఆర్పిఎల్ టీంల ఓనర్స్ పుట్టి రాజు, రాంకీ, రాజేష్, విక్కీ, డాక్టర్ సతీష్, సృజన్, జమ్మూ, దోమకొండ శ్రీను, అలీం, ఏలీయా, సందీప్ రెడ్డి, సుజిత్ రెడ్డి, రోహిత్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యాన ఉత్సవ్ సందర్శనకు

# తరలివెల్లిన రైతులు



**శివంపేట్, జనవరి 8 (సిరి న్యూస్ )** మెదక్ జిల్లాకు చెందిన రైతు రక్షణ సమితి సభ్యులు బుధవారం హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న రైతు సదస్సుకు తరలి వెళ్లారు. రైతు సదస్సులో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ను సందర్శించారు. సేంద్రీయ పద్ధతిలో చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పత్రాల యాద గౌడ్ గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, మిరియాల చంద్రశేఖర్, నర్సాపూర్ ఎడి సంధ్యారాణి, శివంపేట మండల అధికారి లావణ్య, మామిడి నర్సారెడ్డి, బోయిని రమేష్ యాదవ్,పి బాలేష్, గుదగాల బాలరాజు,పైనం నరసింహులు రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని కలిసిన మారెల్లి అనిల్ కుమార్



**కొల్చారం, జనవరి 8 (సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి. మారెల్లి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికలలో కొల్చారం మండలంలో మెజార్టీ స్థానాలు అన్ని కైవసం చేసుకుంటామని ఈ సందర్భంగా భీమా పథకం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, జనవరి 8 (సిరి న్యూస్)** కల్హేర్ మండలం ఖానాపూర్ (కే) గ్రామానికి చెందిన నామ వెంకయ్య చిన్న కుమారుడు శివకుమార్ బుధవారం హఠాత్తుగా మరణించినందున విషయం తెలుసుకొని వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి , వారితో పాటు గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ ప్రభు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి మోహన్, మారేపు సాయిలు, నామ హన్మంతు, ప్రశాంత్ సాగర్, మాసంపల్లి పండరి, వెంకట్, సంతోష్, విఠల్, పండరి, నింగమయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

## చలో హైదరాబాద్ను

# విజయవంతం చేయాలి



**రామయంపేట, జనవరి 8 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం రోజు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎస్సీ ఎస్టి రిజర్వేషన్ల కు ఉప వర్గీకరణ రాష్ట్రాలు చేయొచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు - వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉమ్మడి రామాయంపేట,నిజాంపేట మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీలలో ఉన్న 59 మాదిగ ఉప కులాల నాయకులు హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మసాయిపేట యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు మల్యాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన

## 15వ వార్డులో పర్యటించిన కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి



**బొల్లారం జనవరి 08 (సిరి న్యూస్)** బొల్లారం మున్సిపల్ 15వ వార్డులో కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి బుధవారం పర్యటించారు. వార్డులో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను రక్షించాలి

- అధికారులు కంటి తుడుపు చర్యలు చేపడుతున్నారు
- అక్రమ నిర్మాణాల నామమాత్రపు కూల్చివేతలపై గ్రామస్తుల ఆగ్రహం



**జిన్నారం, జనవరి 08 (సిరి న్యూస్)** జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 10 లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా వెంటనే స్పందించిన తహసిల్దార్ బిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో కూల్చివేతలు చేశారు. కాగా అధికారుల చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఎనిమిది ఇండ్లు ఉండగా కేవలం మూడింటిని మాత్రమే కూల్చివేతలు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని, అధికారుల చర్యలు అనుమానాలకు తావిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు కంటి తుడుపు చర్యలు చేపట్టడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

### జోగిపేట లోమాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మౌన నిరసన ర్యాలీ




**అందోల్, జనవరి 8 (సిరి న్యూస్)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇచ్చిన హామీ మేరకు 15,000 రైతు బంధు, తులం బంగారం, 6 వేల పెన్షన్లు, 12 లక్షల దళిత బందు ఇవ్వాలని అన్ని హామీలు అమలు చేయాలని అందోల్ నియోజకవర్గం కేంద్రం జోగిపేట లోమాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వరం లోబీఆర్ఎస్ పార్టీ డీమాండ్ చేస్తూ మౌన నిరసన ర్యాలీ కార్యక్రమం చేయడం జరిగింది,అత్యధిక సంఖ్యలో రైతులు పార్టీ సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్తలు, అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మంజు జైపాల్ రెడ్డి, నాగభూషణం, యాదయ్య, సంజీవులు, గంగయ్య, లక్ష్మణ్, పాపయ్య, పాండు, నాగిరెడ్డి, షకీల్ , సంతోష్, వెంకటేశం,రాంసాన్ పల్లి తలారి శంకరయ్య,మన్నే పోచయ్య, కడారి ముకుంద రెడ్డి,నేరేడు గుంట మన్నే పరిపూర్ణం, టిఆర్ఎస్ నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

# నకిలీ ఏఈగా చలామణి అవుతున్న కాట్రోత్ సురేష్

## శివంపేట పోలీసులకు ఫిర్యాదు

**శివంపేట్ జనవరి 8 ( సిరి న్యూస్ )** శివంపేట మండలం రత్నాపూర్ లింగోజిగూడ గ్రామాల లో కాట్రోత్ సురేష్ అనే వ్యక్తి 400 kv AE అని దాసరి బిక్షపతి గ్రామపంచాయతీ వర్కర్ దగ్గరికి వెళ్లి గ్రామంలో మీటిర్ లేని వారి ఇంటికి వెళ్లామని చెప్పి ఒక్కోమీటర్ కు 250 లు వసూలు చేశాడు. కొంతమందికి అనుమానం వచ్చి లైన్మెన్ కి ఫోన్ చేశారు. గత వారం రోజుల నుండి పలు గ్రామాలలో మీటర్ ఇప్పిస్తానని ప్రజలను మోసం చేశాడు. గోదూ రి సురేష్ కొత్తపేట్ లింగోజిగూడ రత్నాపూర్ లలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. నాకు జనవరి 5 నాడు 9347750241 ఈ నెంబర్ నుండి 400 కేవీ ఏఈ అని చెప్పి మీటర్ లేకుండా డొమెస్టిక్ సప్లై వాడుతున్నా రు.. మీరు ఏం చేస్తున్నారు. నిన్ను సస్పెండ్ చేస్తానని బెదిరించాడు. అది ఫేక్ కాలనీ పట్టించుకోలేదు. తర్వాత బుధవారం నాడు ఉదయం గ్రామాలలో మీటర్ ఇప్పిస్తానని 250 రూపాయలు వసూలు చేస్తున్నాడని తెలిసింది.అతనిపై చట్టపరమైన చర్యతీసుకోవాల్సిందిగా శివంపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.



# ద్విచక్ర వాహనంఢీకొని వ్యక్తి మృతి

**రామాయంపేట జనవరి 8 సిరి న్యూస్:** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేటలో రైల్వే స్టేషన్ రోడ్డు శివాలయం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి జిల్లా రతల రాంరెడ్డి గ్రామానికి చెందిన దండ బోయిన నారాయణ (59) అక్కన్నపేటలో వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో రోడ్డు వెంట వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.మృతున్ని వెనుక వైపు నుంచి వస్తున్న గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

# పేకాట ఆడుతున్న 14 మంది అరెస్ట్

## 42 వేల రూపాయల నగదు సీజ్

**పటాన్‌చెరు, జనవరి 8 (సిరి న్యూస్)** పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం, ముత్తంగి గ్రామాల పరిధిలో పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసి 42 వేల రూపాయల నగదు, 10 మొబైల్స్ సీజ్ చేసినట్లు పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు ఇంద్రేశం, ముత్తంగి గ్రామాల పరిధిలో పేకాట శిబిరాలపై దాడులు చేసినట్లు తెలిపారు. ముత్తంగిలో పేకాట ఆడుతున్న శివ, వేణు, రవి, రాజేష్, రాఘువేందర్, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డిలను అరెస్టు చేసి, 34వేల రూపాయల నగదు తో పాటు 6 మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఇంద్రేశం ఘటనలో శ్రీనివాస్, తుకారం, వీరేష్, భానుచందర్, కృష్ణ, శేఖర్ లను అరెస్ట్ చేసి 7250 రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను



స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధమైన పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు పలుకు మీది పోచమ్మ ఆలయ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### చైర్మన్ గా ప్రమాణం చేయనున్న మల్లాగౌడ్

**హత్నూర, జనవరి 8 (సిరి న్యూస్)** మండలంలోని గురువారం నాడు పలుకు మీది పోచమ్మ ఆలయ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ కార్యక్రమా నికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవులు రాజిరెడ్డి ,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పార్లమెంట్ పార్లమెంట్ ఇంచార్జ్ నీల మధు ముదిరాజ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత సత్యం పాల్గొన డం జరుగుతుందని హత్నూర మండలంలో ని మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు కర్రెకృష్ణ ముదిరాజ్ తెలియజేశారు.






## పిలిస్తే పలికే నేత..

రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎందరో పేదలకు సహా య సహకారాలు అందించడం జరిగిం దని, తాగునీటి సమస్య తీర్చడానికి సొంత డబ్బులతో బోర్లను వేయించడం జరిగింద న్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కార్యక ర్తలకు, పార్టీకి హన్మంతరావు ఒక పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని కొని యాడారు. ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా తానున్నా నంటూ పలికే హన్మంతరావు జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ సంద ర్భంగా హన్మంతరావుకు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. హనుమంతరావు వెంట మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సా పూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూ ర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లతోపాటు ఈ జన్మ దిన వేడుకలలో మనోహరాబాద్ మండలం, మెదక్, తూప్రాన్, గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభిమాన నేతకు..




# అడుగడుగునా నీరాజనం



- అశేష జనవాహిని మధ్య మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు
- కాళ్లకల్ శివారులో మైనంపల్లికి గజమాలతో సత్కరించిన మహిపాల్ రెడ్డి
- బంగారమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు
- 45 కిలోల కేకు కట్ చేసిన మైనంపల్లి హనుమంతరావు

మైనంపల్లి హన్మంతరావు ఆ పేరు వింటేనే కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిపోతుంది. హన్మంతన్న అంటూ పిలుచుకునే వ్యక్తి జన్మదిన సంబరాలంటే అభిమానులకు, కార్యకర్తలకు పండగ వాతావరణమే. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారిపై మాజీ సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావుకు ఘన స్వాగతం పలికి క్రేను సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం మైపాల్ రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన మైనంపల్లి పేర పాటల సీడీని హనుమంతరావు ఆవిష్కరించారు. అక్కడినుండి జాతీయ రహదారి పొడవునా బంగారమ్మ దేవాలయం వరకు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి మండల కేంద్రమైన మనోహరాబాద్ వరకు ర్యాలీ కొనసాగింది. మనోహరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టేజీపై 45 కిలోల కేకును హనుమంతరావు కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు కేకులు పంచుకున్నారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతుంటే ప్రజల ఆదరాభిమానాలు నాకెంతో ఉల్లాసానిచ్చాయని పేర్కొన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు , నాయకులకు, అభిమానులకు అండగా ఉంటానని తెలిపారు.

- మనోహరాబాద్, జనవరి 8(సిరిన్యూస్)





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.